JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 295 14 ఆదివారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## బ్యాడ్మింటన్ విజేతలుగా మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ బ్యాడ్మింటన్ క్రీడాకారులు











కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ 2026 టోర్నమెంట్ జిల్లా స్థాయి సెలక్షన్లో మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ బ్యాడ్మింటన్ క్రీడాకారులు అనేకమంది విజేతలుగా, రన్నర్స్ గా నిలిచారు. మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడమీ శిక్షణలో పొందిన 30 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా అందులో 20 మందికి పైగా రన్నర్గా విన్నర్ గా ట్రోఫీలు గెలుచుకున్నారు.. గెలుపొందిన మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులను మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గుంటపల్లి స్వామి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మణరావు బ్యాడ్మింటన్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి



జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**జనసైన్యం సిటి**

కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు.అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోటా ఇన్స్టిట్యూట్ని సీజ్ చేయాలి



జనసైన్యం సిటి

కరీంనగర్ పట్టణ కేంద్రంలోని, పద్మనగర్, లో కోటా (ఇన్స్టిట్యూట్) కాలేజీలో, ఏసి టెక్నీషియన్, జేరిపోతుల అజయ్,ఏసి ఫిట్టింగ్ చేస్తుండగా, కరెంట్ షాక్, తో, మృతి చెందడం జరిగింది, ఏసి టెక్నీషియన్ జేరిపోతుల అజయ్, లాయిడ్ కంపెనీ ద్వారా పనిచేస్తున్నాడు, అయితే అతనితో పని చేస్తున్న ఇద్దరు టెక్నీషియన్లు, తెలిపిన ప్రకారం, కాలేజీ వాళ్ళు, కరెంటు స్విచ్ ఆన్ చేయడంతో, ఏసి ఫిట్టింగ్ చేస్తున్న, అజయ్ కరెంట్ షాక్ తో 4వ అంతస్తులనుండి పడి పోయాడని, వెంటనే లాయిడ్ కంపెనీకి చెందిన మేనేజర్ కు మరియు కోట కాలేజ్ యాజమాన్యానికి, సమాచారం తెలిపిన కూడా, స్పందించలేదని, వెంటనే ప్రభుత్వ ప్రధాన, ఆస్పత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ చనిపోయాడు, అని చెప్పారు, ఈ సందర్భంగా, మాతంగి రమేష్ ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సంఘటన స్థలానికి చేరుకొని, కోట కాలేజ్ వద్ద, మృతుడు తల్లిదండ్రులతో, మరియు బంధుమిత్రులతో,ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాతంగి రమేష్ ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, మృతుడు చనిపోయి, తేదీ 12-6-2026, 24,, గంటలు దాటిపోయిన, కారకులైన యాజమాన్యం మృతుడు వద్దకు రాలేదని, నిర్లక్ష్యం వహించిన లాయిడ్ కంపెనీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని, అలాగే, కోట కాలేజీ యాజమాన్యంపై, నిర్లక్ష్యం మరియు కరెంటు స్విచ్ వేసి, యువకుని ప్రాణాలు, తీసిన యాజమాన్యంపై, క్రిమినల్ కేసులు పెట్టి, కాలేజీ సీజ్ చేసి, మృతుని కుటుంబానికి, ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ప్రభుత్వ అధికారులను కోరారు , విద్యాశాఖ అధికారులు, మరియు పోలీస్ అధికారులు, ఈ కాలేజీ గుర్తింపు పై, మరియు సదుపాయాలపై వెంటనే, ఎంక్వయిరీ, జరిపి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని,లేని యెడల, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు తోటపల్లి భరత్, మహిళ నాయకురాలు, సౌమ్య పాల్గొన్నారు.



తోట రమణ కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు



కిషోర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు

# చీపురు పట్టి ఊడ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**జనసైన్యం సిటి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ “స్వచ్ఛ పాఠశాల” కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను “స్వచ్ఛ పాఠశాల” పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం ఈరోజు ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో “స్వచ్ఛ పాఠశాల” పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేశారు. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే…

మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నాం. అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా “స్వచ్ఛ పాఠశాల” పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరాం. స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు. నిన్ననే ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై నిన్ననే “టిఫిన్ బైఠక్” నిర్వహించాం. అందులో భాగంగా ఈరోజు పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఎల్లుండి గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా. పాఠశాల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా. పాఠశాలలో నెలకొన్న సమస్యలపైనా త్వరలోనే సమీక్ష చేస్తా. పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

# ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులే.



**జనసైన్యం సిటి**

ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని, దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.

శనివారం రోజున పార్టీ జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రాభవన్లో పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్ వ్యవహరించారు.

ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ

భారత స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు .కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనన్నారు.భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు.

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు.నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పాత్ర గణనీయమన్నారు.

అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సిపిఎం పార్టీ మాత్రమే అన్నారు.

భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన నాటి నుండి దేశం కోసం ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు .

నేడు బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని, పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ రక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఉందన్నారు .మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బిజెపి పెంచి పోషిస్తున్నది అన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగంగా మార్చే కుట్రతో బిజెపి పనిచేస్తుందన్నారు వామ పక్ష పార్టీలు ఈ కాలంలో మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాయని, నిరంతరం కార్మికులు రైతులు ఇతర కష్టజీవులు తమ జీవనోపాధిని ఆర్థిక హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు.మోడీ ప్రభుత్వం సహజ వనరులను,ప్రభుత్వ ఆస్తులను బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించేందుకు అనేక విధానాలను రూపొందించింది అన్నారు.నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్, నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటివి పెద్ద కార్పొరేట్లకు వనరులను బదిలీ చేసేసాధనాలన్నారు ఐదు పెద్ద కార్పోరేట్లు అంబానీ, ఆదాని, టాటా, ఆదిత్య, బిర్లా భారతీయ టెలికాం నాన్ ఫైనాన్షియల్ సెక్టార్ ఆస్తుల్లో 20% కంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నాయన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి అన్నారు.దేశ జనాభాలో ఒక శాతం ఉన్న ధనవంతులు 40.1% సంపాదన కలిగి ఉన్నారన్నారు. వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడం కాకుండా లాభదాయకమైన ఎంఎస్పీని అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ నిజ వేతనాలు 0.4% తగ్గాయన్నారు. కార్మిక వర్గం కష్టపడి సంపాదించుకున్న హక్కులపై సమగ్ర దాడి జరుగుతుందన్నారు. హిందుత్వాన్ని రాష్ట్ర సిద్ధాంతం గా చేసి లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లికలను హిందూ రాష్ట్రంగా మార్చే ప్రయత్నం కొనసాగుతుందన్నారూ. ఆదివాసుల పైన దాడులు పెరిగిపోయాయి అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరించడం వల్ల పర్యావరణ నిబంధనలను తొలగించారన్నారు. వామపక్ష ఐక్యత ఉమ్మడి కార్యక్రమాలను బలోపేతం చేసి వామపక్ష, ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జాతీయ రాజకీయాల్లో వామపక్ష జోక్యం పెరిగితే మోడీ ప్రభుత్వం విభజన హానికర విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు బలపడతాయన్నారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకుంటూనే వామపక్ష ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం రాజీలేని పోరాటాలు కొనసాగించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి ధోపిడికి గురవుతున్న ప్రజలందరిని ఐక్యం చేసి, సంఘటిత, సమరశీల ఉద్యమాలు చేయాలనీ పిలుపునిచ్చారు.

జూన్13,14 తేదీలలో పార్టీ జిల్లా క్యాడర్ రాజకీయ శిక్షణ తరగతులునిర్వహిస్తున్నామన్నారు. మొదటిరోజు వివిధ అంశాలపై గిట్ల ముకుంద రెడ్డి, వర్ణ వెంకట్ రెడ్డి, గుడి కందుల సత్యం క్లాస్లు బోధించారు.

ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెలమారెడ్డి రాజిరెడ్డి,జి రాజేశం, డి నరేష్, జి రాజేశం, కొప్పుల శంకర్ జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్,రాయి కంటి శ్రీనివాస్, కే అరవింద్, సూర్య, కనకం దుర్గాప్రసాద్ ,పుల్లెల మల్లయ్య, పున్నం రవి,జక్కుల రమేష్, కిషోర్, శ్రీలత, మానస, బి సంపత్ రావు, కుమార్, వినయ్, సాగర్, సతీష్, పిల్లి రవి, చక్రపాణి, సదానందం, రాజ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన నాయబ్ తహసీల్దార్‌కు సన్మానం



కొడిమ్యాల, ( జన సైన్యం న్యూస్):
కొడిమ్యాల తదితర మండలాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, వివిధ శాఖల్లో సీనియర్ అసిస్టెంట్‌గా సేవలందించిన చిట్యాల భూమయ్య నాయబ్ తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో భూమయ్య ఎల్లప్పుడూ ముందుంటారని, టీజీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూట్కూరి రాజశేఖర్ రెడ్డి, మొగిలి వినోద్ పాల్గొన్నారు.ప్రజలకు, ఉద్యోగులకు అండగా నిలుస్తూ మరింత సేవాభావంతో విధులు నిర్వహించాలని మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఆసరా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాల నిర్వహణ

**జనసైన్యం సిటి**



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ (ఆపదలో సహాయానికి రా) ఆధ్వర్యంలో జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రక్తదాన శిబిరాలను ఈనెల 14 మరియు 15వ తేదీలలో నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈనెల 14 వ తేదీన ఆదివారం కిసాన్ నగర్ లోని శివాజీ నగర్ చౌరస్తా కరీంనగర్ డైరీ పార్లర్ ఎదురుగా రక్తదాన శిబిరం మరియు 15వ తేదీన సోమవారం మంకమ్మతోటలోని విద్మహి న్యూట్రిషన్ సెంటర్లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు గోపి కృష్ణ తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయుటకు ఆసక్తిగల వారు 85209 62230, 84999 77060 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

## 57వ డివిజన్‌లో మనబడి మన బాధ్యత కార్యక్రమం



**జనసైన్యం సిటి**

గౌరవ ప్రధాని శ్రీ.నరేంద్ర మోది గారు 12సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మనబడి మన బాధ్యత కార్యక్రమాన్ని ఈరోజు 57వ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని, ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి విద్యార్థుల తరగతి గదులు, బెంచీలు, పాఠశాలను శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్ మరియు దేవి శెట్టి నవీన్ , జంగాలపల్లి కుమార్, బొడ్ల శ్రీరాములు , కోట్ర తిరుమల్ , పార్థసారథి , ప్రసాద్ పాల్గొనడం జరిగింది..

## ఎల్.ఎమ్.డి జడ్పీ హైస్కూల్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల




తిమ్మాపూర్ :దేశాభివృద్ధి, సేవా స్వచ్ఛత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్.ఎమ్.డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు.కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు .విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయనీ ,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చంద్, చిందం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత మనందరి భాధ్యత




ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత మనంధరి భాధ్యత అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపు నిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని 42 వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వాటర్స్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు భారతీయ జనతా పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలతో కలిసి "మన బడి....స్వచ్ఛ బడి" " మన పాఠశాల పరిశుభ్రత " కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తరగతి గదుల చుట్టు ఉన్న కలుపు మొక్కలను తొలగించి... పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. పేద మద్య తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుల ఆలయాలు పరిశుభ్రంగా ఉంటే... చదువు పై కేంద్రీకృతమై... సంపూర్ణ ఆరోగ్యం లబిస్తుందన్న గొప్ప సంకల్పంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాఠశాలలో చెత్త చెదారం తొలగించి...పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీసుకున్న గొప్ప సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. గత రెండు నెలలుగా వేసవి సెలవుల కారణంగా పాఠశాలల్లో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడిందని, సోమవారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకే మంత్రి సంజయ్ కుమార్ ఇచ్చిన స్పూర్తితో మన బడి... స్వచ్ఛ బడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్యను అభ్యసించి... గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ప్రత్యేక చర్యలతో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లబిస్తుందని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభించడాన్ని తల్లిదండ్రులు గుర్తుఎరగాలని పిలుపు నిచ్చారు. ఎన్నో పోటీ పరీక్షలు రాసి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారు కాబట్టి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి భవిష్యత్తును ఇప్పించాలని పిలుపు నిచ్చారు. భావితరంలో పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్న రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తూ... నాణ్యమైన విద్యను, ప్రతిభావంతమైన క్రీడలను అందిస్తున్నామని తెలిపారు. ఆ సౌకర్యాలను వినియోగించుకునేలా చేసి మీ పిల్లలను మానసికంగా, శారీరకంగా ఎదిగేలా తల్లిదండ్రులు తగిన చర్యలు తీస్కోవాలన్నారు. జూన్ 16 నుండి బడి బాటలో పాఠశాలలు పుణ: ప్రారంభం అవుతున్నాయి కాబట్టి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ...విద్యార్థులు చేరేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ స్మార్ట్ సిటీ నిధుల కింద దాదాపు 14 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూమ్‌లను, మరో 10 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించినట్లు గుర్తుచేశారు. స్మార్ట్ సిటీ నిధులు మంజూరు చేయించి నగరంలోని పాఠశాల అభివృద్ధికి కృషి చేసి మరియు గొప్ప సంకల్పంతో మన బడి స్వచ్ఛ బడి కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు నగర ప్రజల పక్షాణ, ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉపెంధర్, కుంభం అనిల్, నరెంధర్, బాలు, హామీద్,కన్నం శ్రీనివాస్, రాజ్ ప్రభాకర్, రమేష్ గౌడ్, వెంకట్ రావు, పండగ నాగరాజు, అను దీప్, విష్ణు, రోహిత్, మహేందర్, రమేష్, బాలు, నరెంధర్, చైతన్య యూత్ క్లబ్, ఆదర్శ యూత్ క్లబ్, మహదేవ యూత్, జైభూన్ యూత్ క్లబ్ ల సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన పాఠశాలలు - విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది




"మన బడి - మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలుకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మన బడి - మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 2వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశుభ్రం చేశారు. తరగతి గదులను నీటితో కడిగి శుభ్రపరిచారు. విద్యార్థులు ఉపయోగించే బెంచీలు, కిటికీలు, తలుపులు, ప్రాంగణంలోని మొక్కల పరిసరాలను సైతం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ "మన బడి - మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు కోరారు." పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి ఆస్తులని, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకుంటే వారి ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలోచనలకు అనుగుణంగా పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.



తిరుపతి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



విజయసింహారావు కు జన్మదిన శుభాకాంక్షలు



సంపత్ కు జన్మదిన శుభాకాంక్షలు

# రక్త దానంతో ప్రాణదానం : ఐక్యతతో జీవితాలకు సురక్ష

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

**(14 జూన్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా)**




కృత్రిమంగా ప్రయోగశాలలో యతయారు చేయలేని అమూల్య జీవన పదార్థం రక్తం. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. రక్త విధులకు సత్సమానం లేదు. అనుక్షణం జీవ కణజాలానికి అవసరమైన ఆక్సీజన్‌ను ఒసరఫరా చేస్తూ, వ్యర్థ పదార్థాలను విసర్జించే అమూల్య విధులను నిర్వహిస్తున్న రక్తం జీవితాలకే ఆధారం అవుతున్నది. ఒక వ్యక్తి ప్రమాదాలు, తీవ్ర వ్యాధులు, ప్రసవాలు, రక్తహీనత కలిగిన వ్యక్తులు, ఎముకల మజ్జ లోపాలు, శస్త్రచికిత్సలు, ఇతర అత్యవసర సందర్భాల్లో రక్తం అందించాల్సి వచ్చినపుడు ఏమీ ఆశించకుండా స్వచ్ఛందం రక్త దాతలు దేవుళ్ల రూపంలో కలిపిస్తారు. రక్తం దానం చేయడంతో ప్రాణాలు నిలబడతాయి, కుటుంబాలు నిలుస్తాయి. సమయానికి రోగికి సురక్షిత రక్త దాత భగవంతుడి ప్రతిరూపంగా దొరకడం ఓ అదృష్టం. రక్తం దొరక్క ప్రాణం పోవడం పౌర సమాజానికి అవమానకరం, ఆక్షేపణీయం. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల రోగులు రక్త దాతల అమూల్య సేవలతో ప్రాణాలను నిలుపుకుంటున్నారు.

## ఐక్యతతో రక్తదానం – ప్రాణదాన నినాదం :

ప్రాణ దాతలుగా విశేష కృషి చేస్తున్న స్వచ్ఛంద రక్త దాతలకు కృతజ్ఞతలు సమర్పించడం, నూతన రక్త దాతలను ప్రోత్సహించడం, రక్తదానం పట్ల అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రతి ఏట 14 జూన్ రోజున ఐరాస – ప్రపంచ ఆరోగ్య సంస్థ – రెడ్ క్రాస్ సొసైటీల సమైక్య చొరవతో 2004 నుంచి ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ రక్త దాతల దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనార్స్ డే)" నిర్వహించడం జరుగుతోంది. రక్త గ్రూపులు ఏ, బి, ఓ అను వర్గాలుగా ఉంటాయని కనుగొన్న నోబెల్ పురస్కార గ్రహీత "కార్ల్ ల్యాండ్‌స్టేయినర్" పుట్టిన రోజు 14 జూన్ రోజున ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ రక్త దాతల దినం ఇతివృత్తంగా "ఒక బిందువు మానవత్వం : రక్త దానం చేద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినం వేదికగా రక్త దాన శిబిరాల నిర్వహణ, రక్త దాతల నిస్వార్థ సేవలను గుర్తించడం, విద్యాలయాల్లో సెమినార్లు లేదా కార్యశాలలు, అవగాహన ర్యాలీలు, సెలబ్రిటీలతో ప్రచారాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్స్, సామాజిక మాధ్యమ ప్రచారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వాలు/ఏన్‌జీఓలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమన్వయం లాంటి అంశాలను నిర్వహించాలి లేదా అవగాహన పరచాలి.

## ఎవరు, ఎప్పుడు రక్త దానం చేయవచ్చు :

రక్తం, ప్లేట్‌లెట్స్ లాంటి ఇతర రక్త ఉత్పత్తుల దాతల కొరత భారత్‌ను పట్టి పీడిస్తున్నది. యువ జనాభా అధికంగా ఉన్న దేశంలో రక్త కొరత ఏర్పడడం సోచనీయం. 18 నుంచి 65 ఏండ్ల వయస్సు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చు. ప్రతి 3 నెలలకు ఒకసారి పురుషులు, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మహిళలు రక్తదానం చేయవచ్చు. రక్తదాత శరీర బరువు 45 కెజీలకు మించి ఉండాలి. రక్తంలో కనీస హిమోగ్లోబిన్ 12.5 గ్రా/డిఎల్ ఉండాలి. రక్తదానం వల్ల దాతకు పలు ప్రయోజనాలు కలుగుతాయి. దాత శరీరంలో రక్త రాళ్లు (బ్లడ్ స్టోన్స్) ఏర్పడకుండా అడ్డుకోవడం, దాత ఆరోగ్యానికి ఊతం లభించడం, దాత మానసిక సంతృప్తి పెరగడం, ప్రాణ దానం చేశాననే భావనతో సంతృప్తి లభించడం, గుండె ఆరోగ్యం మెరుగుపడడం, నూతన రక్త కణాలు ఉత్పత్తి కావడం లాంటి ప్రయోజనాలు రక్త దాతలకు కలుగుతాయి.

## యువభారతంలో రక్త దాతల కొరత :

ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 120 మిలియన్ల రక్తదానాలు, భారత్‌లో 11.45 మిలియన్ల రక్త దానాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది. భారత్‌లో 13 మిలియన్ల రక్త దానాల అవసరం ఉంది. అనగా, మన భారత్‌లో 12 లక్షల యూనిట్ల రక్త కొరత ఉన్నది. ప్రపంవ్యాప్తంగా 170 దేశాల్లో 12,700 బ్లడ్ బ్యాంకులు పని చేస్తున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 1000 మందిలో 33 రక్తదానం చేస్తుండగా, భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నలుగురు మాత్రమే రక్త దానానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వాలు, బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సేవకులు, ఉన్నత విద్యా సంస్థలు కలిసి ప్రపంచ రక్త దాతల దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన కల్పించాలి. ఢిల్లీ లాంటి నగరాల్లో అవసరం కన్న అధికంగా రక్త దాతలు, బీహార్ లాంటి రాష్ట్రాల్లో రక్తదాతల తీవ్ర కొరత కనిపిస్తున్నాయి. రక్త దానంతో పాటు అవయవ దానాలు, పార్థివ గేహ దానాలను కూడా ప్రోత్సహించాలి, కొన ఊపిరితో ఉన్న అభాగ్యుల శ్వాసను నిలపాలి.




ప్రతి యువకుడు సాలీనా కనీసం 2 లేదా 3 సార్లు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అవసరం అయినపుడు సంబంధిత రక్త గ్రూపు కలిగిన దాతలు ముందుకు రావాలి, మరో ప్రాణం నిలపడానికి వచ్చిన అద్భుత అవకాశాన్ని తీసుకోవాలి. రక్త కొరతతో ప్రాణాలు పోకుండా యువ దాతలు నడుం బిగించాలి. అభాగ్యుల ప్రాణాలు నిలుపడానికి డబ్బు మాత్రమే అవసరం కాదని, నిరుపేద యువకుడు కూడా రక్త దానం చేసిన మరొకరి ప్రాణం నిలుపవచ్చని తెలుసుకోవాలి. అత్యధిక యువత ఉన్న యువ భారతంలో రక్తం కొరత నేటికీ వేధించడం అవమానకరం అని భావిద్దాం, స్వచ్ఛంద రక్త దాతలుగా మారుదాం.



రేణుక కు జన్మదిన శుభాకాంక్షలు




అశోక్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు





మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# సహవాస దోషం



శవాన్ని తన భుజాన మోయడం..
ఓ పుణ్యకార్యం అంటున్న నరుడు
ప్రాణమున్న వ్యక్తికి చేయూత ఇవ్వడం
మహా పాపం అన్నట్లు ప్రవర్తిస్తాడు
మట్టిలో కలిసే మనిషి దోస్తూనే ఉంటాడు !
లేని దానికోసం దురాశ పడుతూ..
చేతులో ఉన్న దాన్ని చేజార్చుకోకు
ఉన్నదాంట్లో ఆనందం వెతకడం..
పేరాశతో దుఃఖాన్ని కొనితెచ్చు కోవడం..
జీవితాన్ని నరక సమానం చేస్తుంది !
మంచి బట్టలతో మంచి పేరు రాదు.
సత్కర్మలతోనే సమాజ గుర్తింపు
జీవన గమనాన్ని నిర్ధేశించేవి కర్మలు
కర్మలను వదిలి పూజలు చేయకు..
అవినీతి సొమ్ముతో హూండీలు నింపకు !

నిజమైన ప్రేమను గెలవడానికి..
అవసరమైతే తల వంచ వచ్చు
వెన్నెల రేడు చంద్రుడి రాక కోసం..
సూర్యుడు తలవంచి అస్తమిస్తాడు !
వంశపారంపర్యంగా ఆస్తి వస్తుంది
సద్బుద్ధి మాత్రం కర్మ ఫలంగా వస్తుంది
ఖాళీ చేతులతో వచ్చిన మనిషి..
మానవీయ విలువలతో ఖ్యాతి ఆర్జిస్తాడు
విలువలు లేని వ్యక్తి ప్రాణమున్న శవమే !
కర్ణుడు దానగుణ సంపన్నుడే..
చెడు సహవాసమే విలన్ చేస్తుంది
విషం చుక్క కలిసిన పాలు..
ఎన్నటికీ అమృతాహారం కాలేవు
మనం ఏమిటో మన స్నేహం చెబుతుంది !

మధుపాళీ

## ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్, కొత్త పీఆర్సీ వెంటనే అమలు చేయాలి




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)తో పాటు నూతన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్ర) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ డిమాండ్ చేశారు.హుజూరాబాద్ పట్టణంలోని టాప్ర కార్యాలయంలో యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకుండానే ముందస్తు కోతలు విధించడం అన్యాయమని విమర్శించారు. సంబంధిత ఉత్తర్వులు లేకుండానే ఫైనాన్స్ శాఖ అధికారులు మినహాయింపులు చేపట్టడం చట్ట విరుద్ధమని అన్నారు.ఈహెచ్‌ఎస్ అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు ప్రకటించిన తర్వాతే కోతలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్సీ అంశంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో నెల రోజుల్లో నివేదిక తెప్పించి అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.పీఆర్సీ నివేదికను వెంటనే స్వీకరించి, 2023 జూలై నుంచి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయడంతో పాటు పెన్షనర్ల బిల్లులు, ఇతర పెండింగ్ చెల్లింపులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, బొంగోని వెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరి స్వామిరెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, శబ్ద ప్రకాశ్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోండి




బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు ఎల్కేజీ యూకేజీ కి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న కార్పొరేట్ మరియు ప్రైవేట్ స్కూల్లో పైన వెంటనే చర్యలు తీసుకోవాలి పాఠశాలలు మొదలుకాకముందే బుక్స్ యూనిఫామ్ పాఠశాలల లోనే అధిక ధరలకు అమ్ముతు విద్య హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్న అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే దీనిపైన బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రోమాల బాబు సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగబాబు బబూత్ అధ్యక్షుడు లతానియల్ , యాదగిరి గార్లు పాల్గొన్నారు.

# నిర్దోషులకు శిక్ష... న్యాయం ఎక్కడ?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం, పోలీసులు, దర్యాప్తు సంస్థలు, కోర్టులు అన్నీ పౌరుల హక్కులను కాపాడటానికే ఏర్పడ్డాయి. కానీ ఒక పౌరుడు ఎలాంటి నేరం చేయకపోయినా, కేవలం ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు లేదా అధికారంలో ఉన్నవారికి అసౌకర్యం కలిగించే నిజాలను వెలుగులోకి తెచ్చినందుకు సంవత్సరాల తరబడి జైళ్లలో నిర్బంధించబడితే, చివరకు కోర్టులు "ఆధారాలు లేవు", "అభియోగాలు రుజువు కాలేదు", "నిర్దోషి" అని ప్రకటిస్తే, ఆ వ్యవస్థను ప్రజాస్వామ్య వ్యవస్థగా పిలవాలా లేక శిక్షించే యంత్రాంగంగా పరిగణించాలా అనే ప్రశ్న తలెత్తుతుంది.

ఇటీవల న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, ఆ మీడియా సంస్థపై నమోదైన మనీల్యాండరింగ్, ఆర్థిక నేరాల కేసులను ఢిల్లీ హైకోర్టు కొట్టివేయడం మరోసారి ఈ ప్రశ్నను ముందుకు తెచ్చింది. కేసులో ప్రాథమిక అంశాలనే నిరూపించలేకపోయారని, భారతీయ శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల ఉల్లంఘన జరగలేదని కోర్టు స్పష్టం చేసింది. అంటే ఇంతకాలం సాగిన విచారణలు, దాడులు, అరెస్టులు, మీడియా విచారణలు అన్నీ చివరకు ఏ ఫలితానికీ దారితీయలేదన్న మాట. కానీ ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే, నిర్దోషిగా విడుదలైన వ్యక్తి కోల్పోయిన సంవత్సరాలను ఎవరు తిరిగి ఇస్తారు?

భారత న్యాయవ్యవస్థలో తరచుగా వినిపించే ఒక విషాదకరమైన వాస్తవం ఉంది. "ప్రక్రియే శిక్ష" అనే మాట. ఒక వ్యక్తి చివరకు నిర్దోషిగా బయటపడినా, అతను అప్పటికే తన జీవితంలో అత్యంత విలువైన కాలాన్ని కోల్పోయి ఉంటాడు. జైలు జీవితం, కోర్టు చుట్టూ తిరుగుడు, ఆర్థిక నష్టం, కుటుంబాలపై పడే భారం, సమాజంలో ఏర్పడే అపకీర్తి-ఇవన్నీ కలిసి శిక్షకన్నా తక్కువ కావు.

ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా ఉదంతం దీనికి అత్యంత హృదయ విదారక ఉదాహరణ. 80 శాతం వికలాంగుడైన ఒక అధ్యాపకుడు దాదాపు పదేళ్ల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. అతని ఆరోగ్యం దెబ్బతింది. ఉద్యోగం పోయింది. కుటుంబం ఆర్థికంగా కృంగిపోయింది. జైలులో ఉండగానే అతని తల్లి మరణించింది. ఆమె అంత్యక్రియలకు కూడా పూర్తి స్వేచ్ఛ లభించలేదు. చివరకు న్యాయస్థానాలు అభియోగాలను నిలబెట్టలేకపోయినప్పుడు విడుదల లభించింది. కానీ పదేళ్ల జీవితాన్ని ఎవరు తిరిగి ఇస్తారు? తల్లి మరణంతో కలిగిన బాధను ఎవరు పూడ్చగలరు?

ఇలాంటి ఉదంతాలు ఒక్కటే కావు. సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల ఉద్యమకారులు, జర్నలిస్టులు, విద్యావేత్తలు, రచయితలు, విద్యార్థులు ఇలా ఎంతో మంది దీర్ఘకాల నిర్బంధాల అనంతరం కోర్టుల ద్వారా విముక్తి పొందారు. భీమా కోరేగావ్ కేసులో అనేక మంది మేధావులు సంవత్సరాలుగా విచారణ పూర్తికాకుండానే జైళ్లలో గడిపారు. ఫాదర్ స్టాన్ స్వామి వంటి వృద్ధ సామాజిక కార్యకర్తకు సరైన వైద్యసేవలు కూడా అందకుండానే జైలు జీవితంలోనే మరణం సంభవించింది. ఆయనపై వచ్చిన ఆరోపణలు కోర్టులో పూర్తిగా రుజువుకాకముందే జీవితం ముగిసిపోయింది. ఇది ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాదు; న్యాయ వ్యవస్థలోని లోపాలకు ప్రతీక.


కేవలం కేంద్ర ప్రభుత్వాలే కాదు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ విమర్శకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిన ఉదాహరణలు ఉన్నాయి. జర్నలిస్టులపై దేశద్రోహం, ఉగ్రవాద నిరోధక చట్టాలు, ప్రజా శాంతి భంగం వంటి తీవ్రమైన అభియోగాలు నమోదు చేయడం, తర్వాత కోర్టులు వాటిని కొట్టివేయడం తరచూ కనిపిస్తోంది. విమర్శను నేరంగా చూడడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర సంకేతం.

ఇక్కడ మరో ముఖ్యమైన ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఒకవేళ పోలీసులు లేదా దర్యాప్తు సంస్థలు తగిన ఆధారాలు లేకుండా కేసులు నమోదు చేసి, వ్యక్తులను సంవత్సరాల తరబడి వేధించి, చివరకు కోర్టులు వాటిని కొట్టివేస్తే, ఆ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? సాధారణంగా సమాధానం-ఏ చర్యా ఉండదు. కేసు కొట్టివేయబడుతుంది. వ్యక్తి విడుదలవుతాడు. అంతే. కానీ బాధితుడు అనుభవించిన నష్టానికి పరిహారం లేదు. అక్రమ నిర్బంధానికి బాధ్యులైన అధికారులపై జవాబుదారీతనం లేదు.

ఇది న్యాయసూత్రాలకు విరుద్ధం. ప్రపంచంలోని అనేక ప్రజాస్వామ్య దేశాల్లో అక్రమ నిర్బంధానికి గురైన వ్యక్తులకు పరిహారం చెల్లించే విధానాలు ఉన్నాయి. తప్పుడు అభియోగాలు నిరూపితమైతే సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. భారతదేశంలో కూడా అలాంటి చట్టపరమైన వ్యవస్థ అవసరం. ఒక వ్యక్తిని అరెస్టు చేయడానికి ముందు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా లేదా అనే అంశంపై మరింత కఠిన పరిశీలన జరగాలి. విచారణ పూర్తికాకుండానే సంవత్సరాల తరబడి నిర్బంధించడం అసాధారణ పరిస్థితుల్లో తప్ప సాధారణ పద్ధతిగా మారకూడదు.

కోర్టుల పాత్ర కూడా ఇక్కడ అత్యంత కీలకం. రాజ్యాంగం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను అత్యున్నత హక్కుగా గుర్తించింది. "బెయిల్ నియమం, జైలు మినహాయింపు" అనే సూత్రం భారత సుప్రీంకోర్టు అనేకసార్లు పేర్కొంది. కానీ వాస్తవంలో చాలామంది విచారణ ఖైదీలుగా సంవత్సరాలు గడుపుతున్నారు. చివరకు నిర్దోషులుగా విడుదలవుతున్నారు. అంటే శిక్ష పడకముందే శిక్ష అనుభవించినట్టే.

పౌరుల గౌరవప్రదమైన జీవిత హక్కు కేవలం రాజ్యాంగంలోని పదాలు మాత్రమే కాదు. అది ప్రతి మనిషి అస్తిత్వానికి సంబంధించిన అంశం. ఒక వ్యక్తి పరువు, కుటుంబం, జీవనోపాధి, ఆరోగ్యం, సామాజిక గౌరవం అన్నీ నాశనం అయిన తర్వాత "మీరు నిర్దోషి" అని చెప్పడం





న్యాయం కాదు. అది అలస్యమైన సత్యం మాత్రమే.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం విమర్శలను సహించాలి. జర్నలిస్టులు, రచయితలు, మేధావులు, కార్యకర్తలు ప్రభుత్వాలను ప్రశ్నించడం వారి హక్కు మాత్రమే కాదు, సమాజం పట్ల వారి బాధ్యత కూడా. ఆ విమర్శలకు సమాధానం వాస్తవాలతో ఇవ్వాలి గానీ, దర్యాప్తు సంస్థలతో కాదు. అధికారాన్ని ఉపయోగించి విమర్శకులను మౌనం చేయాలనే ప్రయత్నం చివరికి రాజ్యాంగ ఆత్మను బలహీనపరుస్తుంది.నిర్దోషుల జీవితాలను ధ్వంసం చేసే అక్రమ కేసులు, విచారణ పేరుతో దీర్ఘకాల నిర్బంధాలు, ఆధారాలు లేని అభియోగాలు ఇవి కేవలం వ్యక్తులపై జరిగే అన్యాయాలు మాత్రమే కావు. ఇవి రాజ్యాంగంపై, పౌరహక్కులపై, మానవ హక్కులపై జరిగే దాడులు. నిజమైన న్యాయం అంటే చివరకు నిర్దోషిగా విడుదల చేయడం మాత్రమే కాదు; నిర్దోషిని మొదటినుంచే అన్యాయ నిర్బంధానికి గురికాకుండా కాపాడడం. ఆ లక్ష్యాన్ని సాధించలేని వ్యవస్థ తనను తాను పునఃపరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రజాస్వామ్యం పేరు మిగిలినా, దాని ఆత్మ క్రమంగా క్షీణించిపోతుంది.

## ఢిల్లీలో మనసులను కదిలించే ఒక రియల్ ఫ్యామిలీ స్టోరీ



**జనసైన్యం సిటి**

భర్తపై తప్పుడు కేసు...కట్ చేస్తే కోర్టులో... జడ్జి ముందే...ఈ రోజుల్లో అహాలు, తప్పుడు కేసులతో ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయి కానీ,ఢిల్లీలో జరిగిన ఈ రియల్ స్టోరీ చదివితే చట్టాల కంటే 'మానవత్వం' ఎంత గొప్పదో అర్థమవుతుంది...2020లో పెళ్లయిన శిఖ,చిన్న గొడవల కారణంగా భర్త సౌరభ్‌పై కోర్టులో తప్పుడు వరకట్నం కేసు పెట్టింది ఆ బాధ, సమాజంలో అవమానం తట్టుకోలేక శిఖ కన్నతండ్రికి తీవ్రమైన హార్ట్ అటాక్ వచ్చింది,ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు చేతిలో రూపాయి లేదు...ఇక్కడే కథ ఊహించని మలుపు తిరిగింది, తనను కోర్టులచుట్టూ తిప్పిన భార్యపై కక్ష తీర్చుకునే అవకాశం ఉన్నా, భర్త సౌరభ్ అలా చేయలేదు,వార్త తెలిసిన వెంటనే పరుగున వెళ్లాడు, సొంత డబ్బు ఖర్చు పెట్టి, మామగారిని దేశంలోనే బెస్ట్ హాస్పిటల్ అయిన 'మెదాంత'కి మార్పించాడు, కన్నకొడుకులా దగ్గరుండి ప్రాణాలు కాపాడాడు...ఇంతలో కోర్టులో వాయిదా వచ్చింది,జడ్జి విచారణ మొదలుపెట్టేలోపే శిఖ అందరూ చూస్తుండగానే విడాకుల పేపర్లను ముక్కలు ముక్కలుగా చింపేసింది,కన్నీళ్లతో భర్త కాళ్లపై పడి క్షమాపణ కోరింది. లాయర్లు, కోర్టులు ఏళ్లుగా మార్చలేని ఆమె మనసును భర్త చూపించిన ప్రేమ మార్చేసింది...తప్పుడు కేసులు కుటుంబాలను కూల్చేస్తాయి,కోర్టులు బంధాలను విడదీయగలవేమో కానీ, మనసులను కలపలేవు... అహాన్ని పక్కన పెట్టి మానవత్వంతో ఆలోచిస్తే,ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు...బంధాలను నిలబెట్టేది ఇగో కాదు,దయ,కరుణ, మానవత్వం,ప్రేమ మాత్రమే...

## తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రెండు కాంస్య పతకాలు





**జనసైన్యం సిటి**

తెలంగాణ 12వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి SRR డిగ్రీ కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చిన ఇద్దరు విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది.బి.ఏ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ. విష్ణువర్ధన్ 20,000 మీటర్ల రేస్‌వాక్ విభాగంలో కాంస్య పతకం సాధించి తన అసాధారణ సహనశక్తి, క్రమశిక్షణ మరియు క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.అదే విధంగా, బి.ఏ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి దుర్గం మాలుపతి 100 మీటర్ల పరుగుపందెంలో 10.70 సెకన్ల అద్భుత టైమింగ్‌తో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని తన వేగం, నైపుణ్యం మరియు క్రీడా ప్రతిభను నిరూపించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ నితిన్ పాఠక్, శ్రీ టి. రాజయ్య, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. అశోక్ మరియు అధ్యాపక బృందం పతక విజేతలను హృదయపూర్వకంగా అభినందించారు.విద్యార్థుల అంకితభావం, పట్టుదల, కృషి మరియు నిబద్ధతను ప్రశంసిస్తూ, వారి విజయాలు కళాశాలకు గర్వకారణమని, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "విష్ణువర్ధన్ మరియు మాలుపతి సాధించిన విజయాలు కఠోర శ్రమ, క్రమశిక్షణ, సంకల్పబలం మరియు నిరంతర సాధనకు నిదర్శనం. వీరి విజయాలు SRR డిగ్రీ కళాశాలకు ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చాయి. యువత పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలి. భవిష్యత్తులో ఈ యువ క్రీడాకారులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు, రాష్ట్రానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.కళాశాల కుటుంబ సభ్యులందరూ విష్ణువర్ధన్, మాలుపతిలకు వారి క్రీడా జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలుపై మార్గనిర్దేశం




హుస్నాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని హుస్నాబాద్ బాలుర జడ్పీ హైస్కూల్లో కాంప్లెక్స్ హెచ్ఎం కె. వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలలోని వంట పాత్రల పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వ విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం తయారు చేసే విధానాలపై వంట కార్మికులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఆహారం తయారీ సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, వంట పాత్రలను పరిశుభ్రంగా నిర్వహించడం, తాగునీటి స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండల విద్యాధికారి బండారి మనీలా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పోషకాహార ప్రమాణాల మెరుగుదలకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, వంట కార్మికులు పాల్గొన్నారు.

## హక్కుగా రెగ్యులర్ గా వచ్చే నిధులను కూడా బండి ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు.

**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగర పాలక సంస్థకు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అఫైర్స్ శాఖ నుండి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యు.సి.ఎఫ్) నిధుల కోసం ఆ శాఖ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు 2026 సంవత్సరంలో మీరు వినతి పత్రం ఇచ్చి ?840/- కోట్లు నిధులు తెచ్చానని అమ్మవారి దేవాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేస్తారా..? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ప్రశ్నించారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ?840/- కోట్ల నిధులు మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నేతృత్వంలో తేదీ: 11-5-2026 రోజున జరిగిన మొదటి జాతీయ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం దేశంలోని ఆరు (6) రాష్ట్రాలు అనగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, మేఘాలయ రాష్ట్రాలు సమర్పించిన నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించడం జరిగిందని, దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమర్పించిన నివేదిక ఆధారంగానే రాష్ట్రానికి ?5681.04/- వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ఇందులో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు ?166.44/- వందల కోట్ల రూపాయలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ?4674.6/- వేల కోట్ల రూపాయలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ?840/- కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాలేదని, ఆయనకు ఈ నిధులకు ఎలాంటి సంబంధం లేదని బేతి మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ?840-- కోట్ల రూపాయల నిధుల నుండి ?80/- కోట్ల రూపాయలతో డంప్ యార్డు, రివర్ ఫ్రంట్ రీ-డెవలప్మెంట్ క్రింద ఖర్చు చేయాలని, ?130/- కోట్ల రూపాయలతో తుఫాన్ కారణంగా ఉపద్రవం వచ్చే క్రమంలో వరద నీరును నగరంలోని ప్రజలు ఇబ్బంది పడకుండా వరద నీరు, మురుగు నీటి సమస్యను పరిష్కరించడానికి ఖర్చు చేయాలని, మిగతా ?630/- కోట్ల రూపాయలు అర్బన్ మొబిలిటీ అనగా నగరంలో ప్రజలు ఒక చోట నుండి మరో చోటికి మోటార్ (యంత్రాలు) సహాయం లేకుండా సులభంగా ప్రయాణించే విధంగా చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగా రోడ్లు, జంక్షన్ ల అభివృద్ధి, స్కైవాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ఈ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా ఖర్చు పెట్టాలని నిర్ణయించడం జరిగిందని, ఈ ?840/- కోట్ల రూపాయలలో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ?210/- కోట్ల రూపాయలు మాత్రమే సహాయం చేస్తుందని, మిగతా ?630/- కోట్ల రూపాయలు హడ్కో (ఎఖణజూ) నుండి రుణం తీసుకోవాలని, ఈ రుణం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటూ, ఈ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రమేయం లేకుండా వచ్చిన ఈ నిధులు తన ఖాతాలో వేసుకొని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, అలాగే వరంగల్ లో బీజేపీ పార్టీ కి మున్సిపల్ లో పాలకవర్గం లేదు, పార్లమెంట్ సభ్యుడు లేడు, ఎమ్మెల్సీ లేదు, వరంగల్ లో బీజేపీకి ప్రాతినిధ్యం లేకున్నా కూడా ?4674.6/- వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, ఈ చిన్న లాజిక్ కేంద్ర మంత్రి బండి సంజయ్ మరిచిపోయి కరీంనగర్ కార్పొరేషన్ కు నిధులు తీసుకోవ్చానని చెప్పడం, మరి ముఖ్యంగా కరీంనగర్ కు 20 వేల కోట్లకు పైగా నిధులు తెచ్చానని పచ్చి అబద్ధాలు ప్రచారం చేసుకోవడం కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని, బండి




సంజయ్ చెప్పే పచ్చి అబద్ధాలను కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు మౌనంగా ఉండి సమర్థించడాన్ని చూస్తుంటే వివిధ పార్టీల స్థానిక అగ్ర నేతలు ఆర్థిక సర్దుబాట్లు చేసుకొని అందరు ఒకరినొకరు సహకరించుకుంటూ దానికి అభివృద్ధి అనే ముసుగు తొడిగి ప్రజలను మోసం చేస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 20 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చానని చెప్పిన విషయంలో ఏ శాఖకు, ఏ ఏ పనులకు, ఎన్ని నిధులు తీసుకొచ్చారో శ్వేతపత్రం రూపంలో వివరంగా విడుదల చేయాలని, లేనిపక్షంలో పబ్లిసిటీ చేసుకోవడం మానుకోవాలని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా హితవు పలికారు.

## స్యాండ్ టాక్స్‌ను ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఈ రోజు గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్యాండ్ టాక్స్ స్థానిక సర్పంచ్ ఎలుక అంజనేయులు ఏసిపి విజయ్ కుమార్ గారితో కలిసి ప్రారంభించిన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అక్రమ ఇసుక రవాణా వల్ల ట్రాక్టర్లు సీజ్ కావడం, కేసులు నమోదు కావడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఇది శాశ్వత పరిష్కారంగా మారుతుందాని,స్యాండ్ టాక్స్ ప్రారంభంతో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, లేబర్లకు చట్టబద్ధమైన ఉపాధి లభించడంతో పాటు మండలంలోని గ్రామాలకు అవసరమైన ఇసుక కూడా సులభంగా అందుబాటులోకి వస్తుంది తెలిపారు.

సర్పంచ్ మాట్లాడుతూ ...గ్రామంలోని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, లేబర్లు అక్రమ ఇసుక రవాణా కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించటం జరిగిందాని .పోలీసుల తనిఖీల్లో ట్రాక్టర్లు సీజ్ కావడం వల్ల అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందాని . ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ గా గత మూడు నెలలుగా గౌరవ ఎమ్మెల్యేని, జిల్లా కలెక్టర్ గారిని, మైనింగ్ శాఖ అధికారులను పలుమార్లు కలిసి రేణికుంటలో లీగల్ స్యాండ్ టాక్స్ ప్రారంభించాల్సిన అవసరాన్ని వివరించటం జరిగిందాని అదేవిధంగా, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు కొత్తపల్లి,రేణికుంట,రామంచ గ్రామాల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించే సర్వేలను రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులతో వేగవంతంగా నిర్వహించి బౌండరీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామాని తెలిపారు, అక్రమ ఇసుక రవాణా నష్టమే తప్ప లాభం లేదు కాబట్టి, ట్రాక్టర్ యజమానులంతా మన ఇసుక మన వాహనం ద్వారా బుక్ అయిన లోడ్ ను మాత్రమే తరలించాలని తెలిపారు

కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, బావండ్ల ప్రవీణ్ కొర్రి వంశీ తాళ్లపెల్లి శ్రీనివాస్, కనపర్తి మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, చంద్రశేఖర్, బోయిని సతీష్, కుంభం అశోక్, నాయకులు గోనెల భూమయ్య, రాజు, సంపత్, బీరం మహేశ్వరి, బావండ్ల రాజయ్య బోయిని తిరుపతి,తమ్మన్నవేణి బాలయ్య, శ్రీనివాస్, బోదాసు తిరుపతి,బోయిని చంద్రయ్య, ఎలుక హరీష్, బొంగాని రాజు, కృష్ణబాబు మరియు ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..

## చదువు వ్యాపారం కాదు, అది భవిష్యత్తును నిర్మించే బాధ్యత

**జనసైన్యం సిటి**




బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడీపైన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ ..."చదువు అమ్మడం వ్యాపారం కాదు, అది భవిష్యత్తును నిర్మించే బాధ్యత" అని మన రాజ్యాంగం చెబుతోంది. కానీ నేడు ప్రైవేట్ స్కూళ్లు విద్యను సరుకుగా మార్చి, పేదవాడి కలలను తొక్కేస్తున్నాయి అన్నారు.ఇవాళ లక్షల ఫీజులు, బిల్డింగ్ ఫండ్, డొనేషన్, యూనిఫామ్, పుస్తకాలు, టూర్లు అంటూ తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు. పుస్తకాలు, షూస్ కూడా స్కూల్లోనే కొనాలని బలవంతం. ఇది వ్యాపారం కాక మరేంటి అని ప్రశ్నించారు?అనుమతి లేకుండా, కనీస వసతులు లేకుండా, అగ్నిమాపక చీూజ లేకుండా తెలంగాణలో వందల స్కూళ్లు నడుస్తున్నాయి.

భారత పార్లమెంట్ చేసిన Right to Education Act, 2009 ప్రతి బిడ్డకు ఉచిత నిర్బంధ విద్య హక్కు కల్పించింది.తెలంగాణ ఎడ్యుకేషన్ Act, 1982 మరియు G.O.Ms.No.1, Education Dept, Dt: 01-01-1994 ప్రకారం ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలి. వాటికి సంబంధించిన ప్రభుత్వం కీలక జీవోలు ఉన్నాయి వాటిని అమలు చెయ్యడంలో ప్రభుత్వం విఫలం అయింది అన్నారు...

1. G.O.Ms.No.42, Dt: 30-07-2010: తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు ఫీజులను District Fee Regulatory Committee - DFRC అనుమతితోనే వసూలు చేయాలి.
2. G.O.Ms.No.34, Dt: 21-08-2017: ఫీజుల పెంపు సంవత్సరానికి 10% మించకూడదు. 3 ఏళ్లకోసారి మాత్రమే సమీక్ష.
3. G.O.Ms.No.46, Dt: 27-04-2015: పుస్తకాలు, యూనిఫామ్ స్కూల్లో అమ్మడం నిషేధం. తల్లిదండ్రులు ఎక్కడైనా కొనుక్కోవచ్చు అని అన్నారు.

"అక్షరం ఆయుధం, దాన్ని వ్యాపారం చేస్తే సమాజం ఓడిపోతుంది".అని తెలిపారు..ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏగోళ్ల వెంకన్న గౌడ్,సీనియర్ నాయకులు కుమ్మరి సంపత్,మ్యాక సాయి విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు

# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ శక్తిగా ఎదుగుతోంది

జనసైన్యం సిటి




ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని మరింత పెంచుకుంటూ, గ్లోబల్ శక్తిగా ఎదుగుతుందని బిజెపిశాసనమండలి సభ్యులు అంజిరెడ్డి అన్నారు. శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా శాఖ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తోందని తెలిపారు. ఆ దిశలోనే మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన కొనసాగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్‌ను నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో ప్రధాని మోదీ నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నారని కొనియాడారు.గత పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక పురోగతి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి ఫలితంగానే దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని తెలిపారు.దేశ భద్రత విషయంలో కేంద్రం రాజీపడే ప్రసక్తే లేకుండా మోదీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు. . సరిహద్దుల రక్షణ, ఉగ్రవాద నిర్మూలన, అంతర్గత భద్రత బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. ప్రధానంగా దశాబ్ద దేశాన్ని పట్టిపీడించిన అనేక సమస్యలకు మోడీ సర్కార్ విముక్తి కల్పించిందన్నారు. కీలకమైన సాహసోపేతమైన చారిత్రక బిల్లులను సాకారం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు., స్వచ్ఛ భారత్ అభియాన్, జన్‌ధన్ యోజన, జీఎస్టీ, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య నిర్మాణం, మెకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ , వందే భారత్ రైళ్లు , నేషనల్ హైవే ల నిర్మాణం లాంటి నిర్ణయాలు దేశ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయన్నారు. ఈ నిర్ణయాలు దేశ పరిపాలనా వ్యవస్థలో, సామాజిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు.

మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా మహిళలను స్వయం సమృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అదే దిశలో చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ముందు కొనసాగితే అడ్డుపడ్డాయన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి పట్ల, మహిళా బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని మహిళలంతా గ్రహించాలని కోరారు. చెప్పారు. మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా, ఎరువుల సబ్సిడీ వంటి పథకాల ద్వారా రైతులకు మోడీ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు ఎరువుల సబ్సిడీ రూపంలో ప్రయోజనం అందుతోందని వివరించారు.దేశాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే క్రమంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో భారత్ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిచిందని, త్వరలోనే విశ్వ గురువు స్థాయికి భారత్ చేరుకుంటుందని ఆయన ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి , ప్రోగ్రాం మీడియా ఇన్చార్జి వికాస్ రావు.మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని స్వచ్ఛందంగా ఆస్వాదిస్తేనే విజేతలుగా నిలుస్తారు

జనసైన్యం సిటి




కౌమార యువతలో పాఠ్యాంశాలతో పాటు సరైన ఆధునిక జీవన నైపుణ్యాలు పెంపొందిస్తేనే విజ్ఞాన వివేక సమపన్నులు అవుతూ రేపటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తారని లయన్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. ఈ రోజు స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీన్ ఏజ్ యువతలో సామాజిక భావోద్వేగాలను నియంత్రిస్తూ దానికి అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో మార్గదర్శనం చేయడానికి లయన్స్ క్వెస్ట్ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కౌమార యువతలో వ్యక్తిగత శారీరక, మానసిక, భావోద్వేగ సమతుల్యత సాధించేందుకు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్వెస్ట్ శిక్షణ దోహదపడుతుందని విశిష్ట అతిథిగా హాజరైన లయన్ ఎం భద్రేశం అన్నారు. ఈ సందర్భంగా మరో విశిష్ట అతిథి లయన్ ఎ శివ ప్రసాద్?, పిడిజీ మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల చుట్టు తిరుగుతున్న నేటి విద్యావిధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడానికి లయన్స్ క్వెస్ట్ దోహదపడుతుందని, దాని ప్రయోజనాలు విద్యార్థులకు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ లయన్ పి ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారు చేసిన అంశాలతో కూడిన శిక్షణ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామని, విద్యార్థుల్లో సానుకూల దృక్పథం అలవడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. చైర్మన్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టు సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందని, దీని ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కల్పించడం శుభపరిణామం అని సూచించారు. సభాధ్యక్షత వహించిన లయన్ పి ప్రవీణ్ మాట్లాడుతూ లక్షల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేస్తున్న లయన్స్ క్వెస్ట్ టీచర్ల శిక్షణకు ఈ పాఠశాల ముందుకు రావడం, చురుకుగా పనిచేయడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం మహేందర్, జిఎల్‌టీ కోఆర్డినేటర్ ఈ రమేష్, రీజియన్ చైర్మన్ లయన్ వి జగదీశ్వర చారి, కోశాధికారి లయన్ పి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2-రోజుల శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రేనర్ కె రేణుకతో పాటు అతిథులను పాఠశాల యాజమాన్యం పక్షాన లయన్ పి ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్ ప్రియదర్శినిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్సన్ స్కూల్‌కు చెందిన 24 మంది, విజన్ హైస్కూలు ఉపాధ్యాయులు ఐదుగురు శిక్షణ పూర్తి చేసుకొని ధృవపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అనుభవాలకు అతిథులు హర్షం వ్యక్తంచేశారు.

# బిఎల్ఎ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి

జనసైన్యం సిటి



జనసైన్యం సిటి

ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, బిఎల్ ఏ-2 ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం ఎస్ ఐఆర్ ప్రోగ్రాం స్టేట్ హెడ్ సయ్యద్ ముష్తాఖ్ అహ్మద్ సలహాలు సూచనలతో శనివారం నగరంలోని గోదాంగడ్డ ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మీడియా మీట్ లో గులాం అహ్మద్ మాట్లాడారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 390బూత్ లకు గానూ 780 మంది బిఎల్ ఏ 2లతో పాటు, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు 300మందికి, సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో పాటు, ఈ ట్రైనింగ్ వర్క్ షాప్ కు హైదరాబాద్ నుంచి గెస్ట్ స్పీకర్ గా ఎస్ క్యూ మసూద్ ( సెక్రటరీ ఆసిమ్ హైదరాబాద్) హాజరవుతున్నట్లు చెప్పారు. గత వారం 15 రోజులుగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రలను నిర్వహించామన్నారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు లింగపల్లి శ్రీనివాస్, అరిఫ్ అహ్మద్, అహ్మద్ మొహియుద్దీన్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్ధిన్, అబ్దుల్ గఫ్ఫార్, అక్బర్ అలీ, అన్నేమల్ల సురేశ్, నాయకులు తాజుద్దీన్, ఎంఎ సలీం, అబ్దుల్లా ఖాన్, సాజిద్, ఫసియుద్దీన్ ఖాలీద్, ఇంతియాజ్ మిర్జా, మిర్జా పాషా తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో బాలుర ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం

మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో మన బడి మన-బాధ్యత కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి పిలుపుమేరకు స్వచ్ఛ్ పాఠశాల కార్యక్రమం మానకొండూరులోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మానకొండూరు మండల బిజెపి నాయకులందరం కలిసి పాఠశాలలో శ్రమదానం చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరూ పరిశు భ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బడులకు తిరిగి వచ్చేలా చేసిన బృహత్తర కార్యక్రమంలో పాఠశాలలో శ్రమదానం చేసి పాఠశాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్వచ్ఛ్ పాఠశాల ఇంచార్జ్ సి హెచ్ నరసింహారాజు, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు బాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మియాపురం లక్ష్మణ చారి, సోన్నకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య , మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఆవుదారి విజయ, మార్కొండ రమేష్ పటేల్, నందగిరి బలరాం బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వర ప్రసాద్, కొండ్ర సురేష్, ఆరెపల్లి సునంద్, బూత్ అధ్యక్షులు వైద వైదిక కార్యకర్తలు పాల్గొన్నారు.




# విబి గ్రామ్ జి చట్టాన్ని అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయాలి

జనసైన్యం సిటి




యూనియన్ గవర్నమెంట్ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబి రామ్ జి చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కార్మికులకు నష్టం చేకూర్చే వి బీ గ్రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చింది. యూపీఏ -1, ప్రభుత్వంలో తీసుకొచ్చినటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు వరంగా ఉండేదని ఈరోజు ఆ చట్టాన్ని రద్దు చేయడం అంటే పేదల నష్టం చేకోచమే .గత చట్టంలో కార్మికులకు ఉన్నటువంటి అనేక సౌకర్యాలను ఈ కొత్త చట్టంలో రద్దుచేసిద్ది. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉపాధి హామీ చట్టానికి కేటాయించండి నిధులను తగ్గిస్తూ వస్తుంది. ఈ సంవత్సరం ఆ చట్టాన్ని రద్దుచేసి పేద ప్రజల ఉపాధిని దెబ్బతీసే విధంగా కుట్రపూరితంగా చర్యలు చేపట్టింది అన్నారు. ఈ వీబీ గ్రామ్ జి చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటల వరకే చెబుతుంది కానీ ఆచరణలో దానికి వ్యతిరేకంగా ఒక్క పోరాటాన్ని కూడా చేయకపోవడం పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చిత్తశుద్ధిని బహిర్గతం చేస్తుందన్నారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఊకదంపుడు ఉపన్యాసం ఇవ్వడం కాదు, ఆచరణలో అసెంబ్లీలో తీర్మానం చేసి, అసెంబ్లీ బయట అఖిలపక్ష పార్టీలను కలుపుకొని వి బి గ్రామ్ చట్టం రద్దు కోసం పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఈ జులై నెల మొదటి వారం నుంచి దాని అమలు కోసం బిజెపి ప్రభుత్వం సన్నాహకాలు ప్రారంభించింది. అందుకే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దాని యొక్క నష్టాన్ని తెలియపరుస్తూ ప్రత్యేక సమావేశం నిర్వహించి దాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒక సమరశీల పోరాటాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ గవర్నమెంట్, వ్యతిరేకంగా ,రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్టాన్ని రద్దు చేసే అంతవరకు సమరశీల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రన్నింగ్ కాలమ్

ఆపిల్ కొరికి విసిరేస్తే
అందుకుని తినాలట
ముఖ్యమంత్రి ఎంగిలిని
మురిక్కిచూసిన జనాలట

ప్రజలంటే నాయకులకు
ఓట్లు గుద్దేటి బానిసలు
పేదవాళ్లను అవమానించే
పరిహాసపు పదనిసలు



-పెనుగొండ బసవేశ్వర్..

## పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య, వికలాంగ, వితంతు ఆసరా పెన్షన్లు మంజూరు చేయండి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య, వికలాంగ, వితంతు ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని కార్పొరేటర్ & అధ్యక్షులు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ వైద్యుల అంజన్ కుమార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కోరడం జరిగింది.

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య, వికలాంగ, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్ల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకొని పెండింగ్‌లో ఉన్నారు.కరీంనగర్‌లో అధిక సంఖ్యలో అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. వారికి ఆధారంగా ఉండే ఈ పెన్షన్ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవనోపాధి లేక, వైద్య ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్నారు.కావున, తమరు దయచేసి ప్రత్యేక చొరవ తీసుకొని కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సుమారు పదివేల దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులందరికీ ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయించి, వారిని ఆదుకోవలసిందిగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన వినయపూర్వకంగా కోరుచున్నాము.

## హనుమకొండలో టి ఎస్ డి ఎఫ్ సదస్సు




**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంతో పాటు భారత దేశంలోనూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక రాజకీయ స్థితిగతులపై చర్చించి రాజ్యాంగ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించడం కోసం రేపు (ఆదివారం) హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరుగు సుమాలోచన సదస్సుకు మేధావులు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థి, కార్మిక, కర్షక నాయకులు కదలి రావాలని తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమన్వయకర్త ధారావత్ ప్రేమ్ చంద్, డెమొక్రటిక్ మాస్ మూమెంట్ రాష్ట్ర నాయకులు దూడల సాంబయ్య, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రజాస్వామిక వాది డాక్టర్ రాజ్ మహ్మద్ లు పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో జరుగుతున్న వనరుల పరాయికరణ, పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం, అవినీతి పౌర హక్కులను కాపాడడం, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలను అమలుపరచడం లాంటి ప్రధాన అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, ఇంతకాలం ప్రజా చైతన్యం ఒక దోపిడి పార్టీని గద్దె దించి ఇంకొక దోపిడి పార్టీని గద్దెనెక్కించడం కోసం మాత్రమే ఉపయోగపడిందని, ఇక ముందు జరిగే ఉద్యమాలు, రాజకీయాలు అందుకు భిన్నంగా ఉండాలని వారన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం సాధికారత కల్పించే పాలన అవసరమని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి పారదర్శక పాలనే లక్ష్యంగా సైద్ధాంతిక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరమని, దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తరువాత అమలులో కనిపించడంలేదని, దేశ స్వాతంత్రం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తూ అధికారం చేపడుతున్న పాలకులు ప్రజాస్వామిక పాలనను విస్మరించి దోపిడి పాలనతో ప్రజల మధ్య మరింత అసమానతలను సృష్టిస్తున్నారని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అసమానతలు కొనసాగడంతో వెనుకబడ్డ అన్ని వర్గాల యువత, రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సంక్షేమ పథకాలు అవసరమైనప్పటికీ, శాశ్వత అభివృద్ధి, సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజకీయ వ్యవస్థ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా మార్చే అవసరం ఏర్పడిందని, నైతిక విలువలు, సామాజిక న్యాయం, పారదర్శకత, జవాబుదారీ తనం సమగ్ర అభివృద్ధిని కేంద్రబిందువుగా చేసుకుని ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనలపై మేధావులు, సామాజిక పరివర్తకులు, యువత, ప్రజా, కుల సంఘాల ప్రతినిధులు విస్తృత చర్చ జరపవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రజలే కేంద్రంగా ప్రజల అవసరాలే అజెండాగా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధే లక్ష్యంగా ఉండే రాజకీయ సంస్కృతి ఏర్పడినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అందుకోసం అన్ని వర్గాల సామాజిక శక్తులు కలిసికట్టుగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ సర్వజన డెమొక్రటిక్ ఫోరం ఆశిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావుపూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు ముగుసాల దేవేందర్ రెడ్డి, మీర్జా అహ్మద్ బేగ్, సేవాలాల్ సేన నాయకులు మురళి నాయక్, కె రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్‌లో మన బడి మన స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం



**జనసైన్యం సిటి**

నరేంద్ర మోడీ దేశ ప్రధాని గా 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్న సూచన మేరకు నగరంలోని 49వ డివిజన్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాల లో "మన బడి మన స్వచ్ఛ పాఠశాల" పాఠశాలలోని తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ - ప్రకాష్ ,48వ డివిజన్ కార్పొరేటర్ కర్రే పద్మ- అనిల్ రావు,22వ కార్పొరేటర్ బండ రమణ రెడ్డి,47వ డివిజన్ కార్పొరేటర్ గజ రామా - శివరామ్ మరియు బీజేపీ నాయకులు ఉప్పరపెల్లి శ్రీనివాస్,గుండరపు సంపత్,నరోతం రెడ్డి, బ్రహ్మం,ప్రవీణ్, రామ్, సంజీవ్,సంపత్, సంతోష్, కనుకయ్య,అరుణ్,హరీష్,రాజేష్, రమేష్,రాజు,రోమన్ రాజు,వెంకటేష్,ప్రవీణ్,కుమార్,మ్యకల కుమార్, వంశీ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## విద్యుత్ షాక్ తో మరణించిన జేరిపోతుల అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలి

**జనసైన్యం సిటి**



విద్యుత్ షాక్ తో మరణించిన జేరిపోతుల అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలని బీఎస్పీ ఆద్వర్యం లో ఆందోళన. విద్యుత్ షాక్ తో మృతి చెందిన జేరిపోతుల అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పద్మనగర్ లోని కోటా ప్రయివేట్ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించారు కుటుంబ సభ్యుల తో కలిసి ధర్నా చేపట్టారు అక్కడికి టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి వచ్చి ఆందోళన చేస్తున్న పార్టీ నాయకులతో మాట్లాడి బందువులతో మాట్లాడి ధర్నా ను విరమింపచేశారు. అంతకు ముందు బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం మీడియా తో మాట్లాడుతూ కోటా విద్యా సంస్థల యజమాని లాయిడ్ కంపెనీ యాజమాన్యం లు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా పని చేయించడం వలన వారి సమన్వయ లోపం వలన విద్యుత్ షాక్ తగిలి అజయ్ మరణించినాడని అన్నారు. కళాశాల భవనం కి అనుమతులు ఉన్నాయో లేవో అని ఉంటే రాత్రి కి రాత్రే కళాశాల బోర్డ్ లు ఎందుకు తీసివేసారని రామచంద్రం అన్నారు . జిల్లా లోని కార్మిక శాఖ అధికారులు, సివిల్ ఇంజనీరింగ్ భవన నిర్మాణ అధికారులు విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తు లో ఉండి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వారిపై పర్యవేక్షణ చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం నుండి మృతుడి కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మృతుడి తండ్రి పిర్యాదు మేరకు లాయిడ్ కంపెనీ వారి మీద కోటా విద్య సంస్థల యాజమాన్యం పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆందోళన లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ , జోన్ ఇంచార్జ్ కల్లెపెల్లి రాజేందర్ , పార్లమెంట్ ఇంచార్జ్ బోయిని బాబు సిరిసిల్లా అంజయ్య మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# బాపుపేట వద్ద రోడ్డుపై బీజేపీ ధర్నా




కరీంనగర్ - కామారెడ్డి ప్రధాన రహదారిపై బాపుపేట స్టేజీ వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్ .. కామ రెడ్డి ప్రధాన రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమైన కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారి మీదుగా సిరిసిల్ల, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు , వాహనదారులు బహు పేట రాగానే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడి ప్రాంతానికి వందలాది సంఖ్యలో తరలివచ్చే గ్రానైట్ వాహనాల రాకపోక ల కు అనుగుణంగా రోడ్డు నిర్మించకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు . ప్రధాన రహదారి మీద ఏర్పడిన భారీ గుంతల కారణంగా , వర్షపు నీరు ఆ గుంతలలో నిలిచి వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పూర్తిగా ఇక్కడి ప్రాంతం గుంతలమయమైన రహదారి కావడం వల్ల నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. గత కొంతకాలంగా ఈ ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా మారుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు, కారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడ్డారని గుర్తు చేశారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తోందన్నారు. బాపుపేట వద్ద దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలనీ,

పనులు పూర్తయ్యే లోపు ప్రమాదకర గుంతల వద్ద వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, కరీంనగర్ - కామారెడ్డి ప్రధాన రహదారి అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించాలనీ ఆయన డిమాండ్ చేశారు. "నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఎంతోమంది అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నందున, ప్రభుత్వం. అధికారులు స్పందించి వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నేరెళ్ల గంగారం, సోమినేని అజయ్, సటు నవీన్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




## ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛభారత్ కార్యక్రమం




ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల. రాజు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి 21 తారీకు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్న సూచన మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈరోజు పాఠశాల గదులు పిల్లల బెంచీలు కుర్చీలు ఆవరణంలోని వారండా శుభ్రంగా కడిగి పాఠశాల ఆవరణంలో ఉన్న కలుపు మొక్కలు తీసేసి డ్రైనేజ్ సమస్యలు క్లియర్ చేసి గ్రౌండ్ లో ఉన్న చెత్తాచెదారాన్ని ఉడ్చి చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని శుభ్రం చేసి కడిగి పూజ చేసిస్వచ్ పాఠశాలగా మార్చడం జరిగింది .ముఖ్య అతిథులు బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల మాట్లాడుతూ ..తిరిగి సోమవారం పాఠశాల పునః ప్రారంభం రోజు కనుక పిల్లలకి వేసవికాలం సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చే పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా శుభ్రపరిచి పిల్లలు మంచిగా చదువు మీద దృష్టి పెట్టే విధంగా ఉండాలని ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది అలాగే మన ప్రియతమ నాయకులు బండి సంజయ్ అన్న పిల్లల చదువుల కోసం చదువుకునే పేద పిల్లల కోసం ఎల్లప్పుడూ పరితపించే నాయకుడు .గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పిల్లలకి పరీక్ష రుసుము చెల్లించడం జరిగింది దాంతోపాటు ప్రతి ఒక్కరికి పాఠశాలకు వచ్చి పోయే సమయాన్ని వృధా కాకుండా ప్రతి ఒక్కరికి ఉచితంగా సైకిలు అందజేయడం జరిగింది గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 10వ తరగతి పిల్లలకి పరీక్ష ఫీజులు మరియు సమయం వృధా కాకుండా మళ్లీ అందరికీ సైకిల్ పంపిణీ కార్యక్రమం కూడా చేస్తానని సంజయ్ అన్న హామీ ఇచ్చారు త్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి పిల్లలందరికీ సైకిలు ఇస్తారు అన్నగారి కోరిక మీరందరూ చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి వెళ్లి సంజయ్ అన్నగారి కోరికను నెరవేరుస్తారని కోరుకుంటున్నానుప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడిచే వ్యక్తిగా మన ప్రియతమ నాయకులు సంజయ్ అన్న పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పేద విద్యార్థుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సేవే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా కరీంనగర్ పార్లమెంటులో ఎప్పుడూ ఒక వినూత్న సేవా కార్యక్రమాలు పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు రోడ్లు బ్రిడ్జి పనులు హైవే రోడ్లు ప్రకృతి వైపరీత్యానికి ఎవరికైనా ఆపద వచ్చినా కూడా హైదరాబాద్ నుంచి రక్షణ దళాలను నేవీ ఆర్మీ బలగాలను తీసుకువచ్చి ఆదుకునే వ్యక్తి ఒక మాటలో చెప్పాలంటే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు ఇలాంటి సేవ చేసేవ్యక్తి దొరకడం చాలా అదృష్టం,,అలాగే మన గ్రామాలలో ఉన్న ఏ ఒక్కరిని కూడా చదువు దూరంగా ఉండకుండా వివిధ కారణాల వల్ల బడికి వెళ్లలేని పిల్లలందరినీ గుర్తించి స్కూలుకు పంపించే విధంగా ప్రయత్నించాలి మరియు ప్రతి ఒక్కరిని పాఠశాలలకు వెళ్లి చదువుకునే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ర్యాలీ కార్యక్రమం కూడా నిర్వహించాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూముల అనిల్ కుమార్ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వర్ బత్తిని స్వామి గౌడ్, తిప్పారపు శ్రావణ్, మ్యాకల మల్లేశం, చింతలపల్లి తిరుపతి రెడ్డి,పున్ని సంపత్, లంకోజ్ చంద్రం, కొనబోయిన బాలరాజు, మామిడి హరీష్,కొనబోయిన పరుశురాం, ప్రశాంత్, నాగరాజు, పరశురాములు, తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**జనసైన్యం సిటి**

మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# నేతకానీ కుల సమస్యల పరిష్కారం ఎప్పుడు?



**జనసైన్యం సిటి**

పూర్వకలాం నుండి ఏండ్ల తరబడి అనిషివేతకు ఊరిహౌతగున్న నేతకానీ సమాజం. నేటివరకు. దరిద్రరేకకు దిగువనే వున్నారు. పాలువురు నేతకానీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని కద్దం మండల్ కేంద్రంలో.....

పలువురు నాయకులు ఈ విధంగా మాట్లాడుకోవడం జరిగినది. స్వాతంత్రం రాకముందు నుండి గిరిజనులతో మమేకమై కలసి మెలసి చేదోడు వాడొడుగా ఉండేవాళ్ళం. నేతకానీ కులస్తులే మొట్టమొదట సరిగా పట్టినుండి దారం తీసి బట్టలు వేసిన వాళ్ళం. దొడ్డు బట్టలు వేయడం నేతకానీయుల వృత్తి. వస్తుమార్పిడి విధానంతో జీవితమును కొనసాగిస్తూ బ్రతుకుతూ వస్తున్నాం గిరిజనులతో కలసి అడవి ఉత్పత్తు సేకరించు కొని పట్నలకు వచ్చి అమ్ముకొని పోయే వాళ్ళము. బ్రిటిష్ వాళు ్ళ పరిపాలించే సమయంలో నూలు వస్త్రాలు మార్కెట్ కు రావడం వలన మా దొడ్డు వస్త్రాలకు గిరాకు లేకుండా పోయినది . బ్రతకడం చాలా కష్టతరం ఐనది అప్పటి నుండి మా వృత్తి కోరువైపోయినది ఎక్కడ పడితే అక్కడ పనిదొరుకుతే హో పని కూలి నాలి పనులు చేసుకొంటూ బ్రతుకు తున్నాము.మా కులంకు లీఫీ లేని బాషా ఉంట్టునది.. మాఉంట్టునది మా పూర్వికులు తలకు రూమలు చుట్టుకొనేవారు. జంద్రం వేసుకొని పిలిక జుట్టు ఉంచుకొనే వారు . దాదాపుగా తెలంగాణ రాష్టం లోని ప్రతి నేతకానీ కుటుంబాలు పూర్వం నుండి వస్తున్న హచారం ఏడ్ల పొలాల పండుగను ఎంతో భక్తి శ్రద్దలతో మూడు రోజులు జరుపుకోవడం మా కుల హచారం. పెద్దలకు నైవేద్యం పెట్టుకోవడం . ఉరి పోరీమెరా నుండి మట్టి తీసుక వచ్చి మట్టి ప్రతిమలు (ఏడ్లు ) తయారు చేయడం. మారుసటి రోజు ఉదయమే మా మరాఠి భాష లో మసముర్కుట్ మాంజీరే మారభోట్. అంటూ ఇండ్లలో నుండి దోమల్ని పరదోళం. మామీద ఏడ్చే వాళ్ళను నీవే చూడు దేవుడా అంటు. ప్రతి నేతకానీయులు వారి వారి ఇడ్ల లో మాటలలో పైన విధంగా అంటారు.. ఆరు కలల పాటు కష్టపడ్డా బాస్మన్నలకు . మేలులు జరుగలని కోరుకోవడం మా మా అనవయితీ. పూర్వం నుండి వస్తున్నది. అభివృద్ధి లో చాలా వెనుక బడి వున్నాం.గిరిజన ప్రాంతంలో స్వాతంత్ర ము వచ్చిన తరువాత ఏజెన్స్ ప్రాంతాములలో ఎక్కువ నేతకానీయులకు అన్ని రంగములలో వెనుక బడి పోయినారు ఆర్థికంగా. సామాజిక కులం కు గుర్తిపు లేకపోవడం. వ్యవసాయం భూములు లేకపోవడం. చదులో రానించలేక ఉద్యలు రా కరువు కటాకలలో నేతకానీ సమాజం కొట్టుమిట్టు బ్రతుకు తున్నారు..

మా కులకు . నేతకానీ దేవులప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. అభివృద్ధి చెంద్దిన కొన్ని కులాలకు కుల కార్పొరేషన్ ల్లు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వలు అట్టడుగులో ఉన్నట్టు వంట్టి మా నేతకానీ కులము దేవులప్మెంట్ కార్పొరేషన్ 1000 కోట్లతో ఏర్పాటు చేసి నేతకానీ సమాజం అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది కదా..రాజకీయమా ఎలాంటి పదవులు లేకుండా.. సమాజంలో 15లక్ష ల జనాభా వున్నప్పటికి గుర్తింపు లేకుండా వున్నా కులం తెలంగాణ రాష్టంలో కేవలం మా నేతకానీ కులమే. చెప్పడంలో సందేశం లేదూ. అన్ని రంగమలలో అణచివేతకు ఊరిహౌతున్న మా నేతకానీ జమాజం. మా నేతకానీయులకు కుల ఊరువు శ్రీ అంగడిస్వర మహర్షి తెలంగాణ రాష్టం లోని నిర్మల్ జిల్లా కద్దం మండలోని పెత్తర్పు గ్రామనికి అతిషమీపంలో 400 వందల సంవత్సరాల క్రితం జీవ సమాధి ఐనరు.. కద్దం ఖానాపూర్. జన్నారం. మండలంలోని నేతకానీ గ్రామంవారు స్థితిలా వేవస్థలో ఉన్నట్టు వంట్టి శ్రీ అంగదేశ్వర శివాలయం ను పునః ప్రస్టిస్థాపన చేయడం జరిగినది. పునః ప్రతిష్టపనకు ప్రతి పైసా కుల అధిక మొత్తంలో నేతకానీ కుట్టుంబాల నుండి చందాలు సేకరించి పనులు చేయడం. జరిగినది. ప్రతి సంవత్సర0.శివ రాత్రి రోజు పెద్ద అతున జాతర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం నేతకానీ కులస్తులు చేయడం జరుగుతున్నది. దాదాపుగా నేతకానీ కులస్తులే కాకుండా అనేకమంది ఇతరులు కూడా వచ్చి వాళ్ళ వాళ్ళ మొక్కులు తిరుకోవడం జరుగుతున్నది. ఈక్కడికి వచ్చిన ప్రతి భక్తుకి అనేకమందికి మేలులు జరుగుతున్నవి ప్రతి సంవత్సరా0. భక్తుల పెరుగు తున్నారు.. మా నేతకానీ కులం మనోభావాలను దెబ్బతిసవిధంగా. కులగననలో ప్రభుత్వ 0.ప్రకటించిన జాబితాలో మా కులం కాకుండా మాల సాలె . నెట్ కానీ.. అనీ ఆచూతప్పుగా ముద్రించినరు. మాల సాలె నెట్ కానీ కాకుండా నేతకానీగా గజిట్ లో పండుపార్చాలి . ప్రభుత్వం మా నేతకానీ జనాభా కేవలం 1.70000/-వెలు మాత్రమే చూపెడుతాన్నది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ మా నేతకానీ సర్వ జమాజం దాదాపుగా 15.లక్షల వరకు ఉంట్టారు ఉమ్మడి పది జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గం లలో జనరల్ కానీ ఎా. నియోజకవర్గం లలో ఎా. ఎ. నియోజకవర్గం లాలో అత్యాధికంగా ఏజెన్స్ ప్రాంతమలలో కూడా ఓట్లు కలిగి వున్నాం కానీ అనివుంది అల్లుని నోట్లో శని అన్నట్లు సమాజంలో గుర్తింపు లెకపివడం మా కులకు శాపంగా తయారైనది. ఉదాహరంకు. ములుగు. నియోజకవర్గం లో మా నేతకానీ ఓట్లు దాదాపుగా 21000వేయి ఓట్లు కలవు. పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలో దాదాపుగ 2.రెండు లక్ష లపైన ఓట్లు కలవు. సిర్పూర్ కాగజనగర్ నియోజకవర్గం లో దాదాపుగా 46000వేయిల ఓట్లు కలవు. ఈ నియోజకవర్గం లో అందరు నేతకానీయలే కొన్ని పొరపాట్లు వలన కుల సర్టిఫికెట్ మాల అనీ మహర్ అనీ తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రాంతాల్లో ఇతర ప్రాంతములో ఉన్నాటువంటి నేతకానీయులు సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది వీళ్ళ తాతలు దొడ్డు వస్త్రాలు నీశిన వారే పెద్దలు కూడా చెప్పడం జరిగినది. దేవుళ్ళను కూడా అందరు ఒక్కేవిధంగా జరుపుకోవడం జరుగుతుంది. ఇంటిపేర్లు కూడా ఒకే విధంగా ఉంటాయి. కొందరు నేతకానీ కూలం లో పుట్టి పెరిగి ఇతరకులం అనీ చెప్పు కొనేవారికి వాళ్ళ వాళ్ళ అంతరత్మకే వదిలేస్తున్నాము. ఇల చెప్పుకోవడం అంతవరకు నిజామా అనీ ఆలోచించుకో నేతకానీడుదా. అన్ని రంగములలో వెనుక బడి వున్నా నేతకానీ కులంకు.... నేతకానీ దేవులప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులాన్ని అన్ని రంగములలో అభివృద్ధి పరిచగలరు. 1000/బిఏర్పాటు చేయాలి. రాజకీయంగా మా కులంకు రాజకీయం సంస్కోభం వున్నది రాష్ట్రస్తాయి నామినేటెడ్ పదవులు కనీసం ఐదు ఐనా ఇచ్చి రాజకీయంగా అదుగుదలకు బలోపేతం చేయాలి రాష్ట్రప్రభుత్వం.మా గ్రామములలో మా గుద్యేలలో మౌలిక వసతులు కలిపించాలి. కలియన మండపలు అంబేద్కర్ భవనాలు.మాకు ప్రతేకంగా గేమ్స్ పట్టశాలలు ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమం లో దూల్లే వెంకటేష్ రాష్ట్ర నాయకులు మక్కి రాములు జిల్లా నాయకులు. గున్నిటి రాజలింగు జిల్లా నాయకులు. సురేష్ జిల్లా నాయకులు. శంకర్ జెడ రాజలింగు.. వెంకటేష్ జాడి. మార్కరి గంగన్న కులస్తులు పాలుగోన్నారు.

# మల్లంపల్లిలో ఘనంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం



**జనసైన్యం సిటి**

భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు అక్కన్నపేట మండలం మల్లంపల్లి, పెద్ద తండా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఆవరణ, తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. పరిశుభ్రమైన పాఠశాలలు విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా నాయకులు గుగులోతు లక్ష్పతి నాయక్, కోమటి శ్రీనివాస్, తీగుళ్ల చంద్రం, భక్తిని జీవన్, గిరిమల అంజి, వేముల శ్రీనివాస్, మాటూరి సాయినాథ్, ఈ. రంజిత్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం రంగయ్య నాయక్, సర్వే నాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుబాయ్ ప్రమాద బాధితుల మృతదేహాలను స్వస్థలాలకు త్వరగా పంపించాలి



**జనసైన్యం సిటి**

ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస జీవుల మృతదేహాలను త్వరితగతిన స్వస్థలాలకు పంపించాలని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం దుబాయ్‌లోని ప్రముఖ 'బుర్జీల్' ఆసుపత్రి ప్రతినిధులను కోరారు.

దుబాయ్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్ డా. షంషీర్ వయలిల్ మానవతా దృక్పథంతో ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురి కుటుంబాలకు, గాయపడిన 9 మంది క్షతగాత్రులకు భారీ ఆర్థిక సాయం ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.డా. షంషీర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కంపెనీ ప్రతినిధులైన విజయ్‌కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఉస్నిక్కట్టిడ్, డా. పంకజ్ కుమార్ భట్‌లను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బుర్జీల్ ప్రతినిధులను హైదరాబాద్‌కు ఆహ్వానించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు సాయం చెక్కులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సత్యంగౌడ్, తెలంగాణ సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ రావు, షామ్యూల్, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, మహిపాల్ యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. దుబాయ్‌లో ఎమ్మెల్యే పర్యటనను సామాజిక కార్యకర్తలు నర్సింహులు, సత్యనారాయణ, భీంరెడ్డి, దేవేందర్ రెడ్డి నిర్వహణలో సహకరిస్తున్నారు.

# రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం



**జనసైన్యం సిటి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని,ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూలురను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్ లోని వివిధ అంశాలపై వివరిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతే కాకుండా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సందేహాలను నరేందర్ రెడ్డి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం,మానకొండూర్, శంకరపట్నం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బొడ్డు సునిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్, కంది అశోక్ రెడ్డి, టి.రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, తొర్తి అరవింద్ తోపాటు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



జనసైన్యం



## సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం పార్లమెంట్‌లో నిరంతరం పోరాడుతా



**జనసైన్యం సిటి**

సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ గళం విప్పుతూనే ఉంటానని, సింగరేణి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు పార్లమెంట్‌లో బలంగా పోరాడతానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సింగరేణి మెడికల్ ఇన్‌వాలిడ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు డిపెండెంట్ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, సింగరేణి కార్మిక నాయకులు సీతారామయ్య, జనక్ ప్రసాద్,వినోద్, చారి, సింగరేణి సీఎండీ, జనరల్ మేనేజర్లు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో దివంగత కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సంస్థను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కోసం పెన్షన్ విధానాన్ని తీసుకురావడంలో కాకా వెంకటస్వామి గారి కృషి మరువలేనిదని, ఆ నిర్ణయం వల్ల వేలాది మంది కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగిందని అన్నారు.సమయం దొరికిన ప్రతిసారీ సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తుతున్నానని, భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. సింగరేణి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి సవాల్ విసురుతూ, “సింగరేణి కార్మికులపై నిజంగా ప్రేమ ఉంటే వారి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకునే ధైర్యం ఉందా?” అని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమంలో కార్మికులు పోరాడినందువల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, కార్మికుల త్యాగాలు మరియు కృషిని ఎప్పటికీ మరవకూడదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత మానవతా దృక్పథంతో వ్యవహరించి త్వరితగతిన సహాయం అందించాలని కోరారు.సింగరేణి కార్మికుల పక్షాన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి ఒక ప్రత్యేక వినతి చేస్తూ, మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించి మెడికల్ ఇన్‌వాలిడ్ కార్మికుల కుటుంబ సభ్యులకు డిపెండెంట్ ఉద్యోగాలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.చివరిగా “జై సింగరేణి... జై జై సింగరేణి” అంటూ సింగరేణి కార్మికులకు తన సంఘీభావాన్ని ప్రకటించారు.



## బావుపేట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోకపోతే ఎలా?




**జనసైన్యం సిటి**

కరీంనగర్ మండలంలోని బావుపేట వద్ద రోడ్డుపై చిన్నపాటి వర్షం వస్తే నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళుతుండగా బావుపేట వద్ద రోడ్డుపై నీళ్లు నిలిచి సిరిసిల్ల నుండి కరీంనగర్ వరకు రాకపోకలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ గమనించారు. స్వయంగా వాహనం దిగి నీళ్లు నిలిచిన చోటకు వచ్చి ఆగారు. స్థానికులతో మాట్లాడారు. గతంలోనూ ఇలాంటి పరిస్థితిని చూశానని, ఆనాడు అధికారులకు చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోవడంపట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలు కావడంతో నిరంతరం ఈ సమస్య ఏర్పడుతుందని, స్కూళ్లు స్టార్ట్ అయితే ఆటోలు, బైక్ లకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు చెప్పడంతో .. వెంటనే బండి సంజయ్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు. తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలికంగా నీళ్లు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారులను పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద అధికారులు బావూపేట చేరుకుని రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లిస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు ప్రారంభించారు.

## గూడెం ఆలయ అభివృద్ధి, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులతో మంచిర్యాల జిల్లాకు కొత్త ఊపు



**జనసైన్యం సిటి**

ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.శనివారం దండేపల్లి మండలం గూడెంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పొన్నం ప్రభాకర్ తో కలిసి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గూడెం దేవస్థానం అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ముందుకు సాగుతోందన్నారు.రైతులకు సాగునీటి అందుబాటును మరింత మెరుగుపరిచే లక్ష్యంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఆధారంగా రూ.74.40 కోట్ల వ్యయంతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులు ప్రారంభించడం జిల్లాలోని వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ పథకాల ద్వారా వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, మంచిర్యాల జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి తాను కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పరిశుభ్రత అనేది ఇల్లు ,పాఠశాల నుండే ప్రారంభం కావాలి



**జనసైన్యం సిటి**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 'స్వచ్ఛ పాఠశాల' ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పరి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలనలో భారతదేశం అన్ని రంగాలలో ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలిచిందని ఆయన కొనియాడారు. పేదరికం నిర్మూలన, డిజిటల్ విప్లవం, మౌలిక వసతుల కల్పనలో దేశం అద్భుత ప్రగతిని సాధించిందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి మోదీ మొట్టమొదటిగా చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ ఒక ప్రజా ఉద్యమం గా మారిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని, గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారతాన్ని మోదీ నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశుభ్రత అనేది ఇల్లు, పాఠశాల నుంచే ప్రారంభం కావాలని విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పదో తరగతి విద్యార్థులందరికీ సైకిల్ పంపిణీ తో పాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పాటుపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పార్టీ శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారని, అందులో భాగంగా నే పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలలో టిఫిన్ బైటక్ లు, స్వచ్ఛతా కార్యక్రమాలు, పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ భారీ ఎత్తున ఒకేసారి సైకిళ్ల పంపిణీ చేయడానికి కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు పట్టణ కౌన్సిలర్ పంజాల మనోజ్ కొలుగూరి సుమలత పడారి సుమన్ సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్ సీనియర్ నాయకులు యాంసాని శశిధర్ నరాల రాజశేఖర్ తిప్పపతిని రాజు అంకటి వాసు యాళ్ల సంజీవరెడ్డి బోరగాల సారయ్య క్యాసవెంకటేష్ కొలీపాక వెంకటేష్ కొలుగూరి అనిల్ కొడిమ్యాల పవన్ మోటపోతుల రాకేష్ సబ్బని తిరుపతి డోరి ఐలయ్య సబ్బని విజేందర్ పర్ధంవిజయ్ పురాణం శ్రీనివాస్ తూర్పాటి రామచంద్రం నీలం రవీందర్ గంధం సంతోష్ భూతం సాయిరాం నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.